క్లుప్తంగా

తైక్వాండోలో పతకాలు



మహబూబాబాద్ అర్బన్: ఈనెల 25,26 తేదిల్లో ఘట్‌కేసర్‌లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో సీనియర్, సబ్ జూనియర్ విభాగంలో బాల బాలికల తైక్వాండో పోటీల్లో జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు 4బంగారు, 3వెండి, 1కాంస్య పతకాలు సాధించారని తైక్వాండో జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ వాజిద్‌గౌస్ పాషా, జిల్లా కార్యదర్శి కల్లేపల్లి రమేష్ సోమవారం తెలిపారు. అనిత, మానస, సమత, రమ్యప్రసూన బంగారు పతకాలు, సుచేతన, ఇమ్మానేల్, విఘ్నేష్ వెండి పతకాలు, రంగినేని మానస కాంస్య పతకాలు సాధించిరన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మహ్మద్ ఖాజాపాషా, రంజిసీకాంత్, సహాయకార్యదర్శి వెంకటేష్, నవీన్, పాల్గొన్నారు.

మిర్చి ధర రూ.20,450

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో మిర్చికి అధిక ధర పలికింది. సోమవారం 2,163 క్వింటాళ్ల మిర్చిని విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర క్వింటాల్‌కు రూ. 20,450, కనిష్ట ధర క్వింటాల్‌కు రూ.17,086 ధర పలికిందని ఏఎంసీ సెక్రెటరీ రాజేందర్ తెలిపారు. మిర్చిని మంచిగా ఎండబెట్టుకుని తీసుకువస్తే అధిక ధర పలికే అవకాశం ఉంటుందన్నారు.

ఉద్యమకారులను ఆదుకోవాలి



తొర్రూరు/మహబూబాబాద్: తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని, వారి కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మార్చి 12న హైదరాబాద్‌లో నిర్వహించే ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు కరపత్రాలను సోమవారం డివిజన్ కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫోరం వైస్ చైర్మన్ పరీదుల శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, సింగారం రవీందర్, నాయకులు వీరస్వామి, సుదర్శన్ పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



నెహ్రూసెంటర్: క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఐకేపీ, వీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్.రమ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మార్చి 16, 17, 18 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నామని, సమ్మెకు వీఓఏలతోపాటు డ్వాక్రా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, యూనియన్ నాయకులు సుధాకర్, కృష్ణవేణి, మౌనిక, నెహ్రూ, పురుషోత్తం పాల్గొన్నారు.

సీఎస్ శాంతికుమారిని కలిసిన కలెక్టర్



మహబూబాబాద్: హైదరాబాద్‌లో సీఎస్ శాంతికుమారిని జిల్లా కలెక్టర్ శశాంక సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఆయనతో పాటు కలెక్టర్లు ప్రశాంత్‌జీవన్ పాటిల్, శరత్ ఉన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



మహబూబాబాద్: గిరిజన ఆశ్రమ వసతి గృహాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గిరిజన ఆశ్రమ వసతి గృహాల అధికారులతో పదో తరగతి పరీక్షలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి వార్షిక పరీక్షల్లో వసతి గృహాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని, అందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో డీటీడీఓ ఎర్రయ్య, ఏటీడీఓ సత్యవతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రీతి మృతిపై వెల్లువెత్తిన నిరసనలు

మెడికల్ విద్యార్థి ప్రీతి చికిత్స పొందుతూ మృతి చెందగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆమె మృతికి కారకుడైన సైఫ్‌ను కఠినంగా శిక్షించి, ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు మహిళలు, విద్యార్థినీలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: నిరసన చేస్తున్న ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు



నెహ్రూసెంటర్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు



తొర్రూరు: కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



గార్ల: రాస్తారోకో చేస్తున్న నాయకులు



దంతాలపల్లి: నల్లబ్యాడ్జీలతో నిరసన..



నెహ్రూసెంటర్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



బయ్యారంలో..



కురవి: తాట్యతండాలో..



గూడూరులో..

సైన్స్ సెమినార్‌కు ఎంపిక



కురవి: రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు మండలంలోని నేరడ జెడ్పీ హైస్కూల్‌కు చెందిన జీవ శాస్త్ర ఉపాధ్యాయురాలు రాధారపు సునీత ఎంపికైనట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేడు(మంగళవారం) జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోదావరి ఆడిటోరియం స్కెర్ట్‌లో 'ప్రమోటింగ్ ద కల్చర్ ఆఫ్ సైన్స్ టు మేక్ కంట్రీ సెల్ఫ్ రిలియంట్ 'సుస్థిర భవిష్యత్‌కు ప్రాచీన భారతీయ శాస్త్రీయ పరిజ్ఞానం' అనే అంశం ఎంపిక కాగా నేడు ఆ పరిశోధన పత్రాన్ని సమర్పించడం జరుగుతుందని ఆమె వివరించారు.

శ్రీరాంసాగర్ నీళ్లు వదలాలి

గార్ల: శ్రీరాంసాగర్ కాల్వ నీటిని మండలంలోని మద్దివంచ, రాంపురం పంచాయతీల్లోని చెరువులకు విడుదల చేసి రబీ వరిపంటను కాపాడాలని సోమవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు సర్పంచ్ కుసిని బాబూరావు వినతిపత్రం అందజేశారు. పెసా అధ్యక్షుడు భావ్‌సింగ్, భద్రయ్య ఉన్నారు.

హామీలను మరిచిన ప్రభుత్వం

గంగారం: ఎన్నికలు వచ్చినప్పుడల్లా కొత్త పథకాలను తెరపైకి తెచ్చి ఉన్న పథకాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. మండలంలోని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాగోసా–బీజేపీ భరోసా యాత్రను సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి శివరాంనాయక్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

ఎన్‌పీఎస్ రద్దే మజ్దూర్, ఏఐఆర్ఎఫ్ లక్ష్యం

డోర్నకల్: నేషనల్ పెన్షన్ స్కీమ్ రద్దే ఆల్ ఇండియా రైల్వేమన్ ఫెడరేషన్, మజ్దూర్ యూనియన్ల లక్ష్యమని ఏఐఆర్ఎఫ్ కోశాధికారి, మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సీహెచ్.శంకర్‌రావు అన్నారు. స్థానిక రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో సోమవారం జరిగిన సింహగర్జన సభకు ముఖ్య అతిథిగా హాజరైన శంకర్‌రావు మాట్లాడుతూ.. రైల్వే రంగంలోని కార్మిక సంఘాలలో ఐక్యత లేకపోవడంతో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభించడం లేదన్నారు. కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్‌పీఎస్‌తో ఉద్యోగికి ఆర్థిక భద్రత దూరమవుతుందన్నారు. అంతకు ముందు శంకర్‌రావు, శ్రీనివాస్‌కు ఘనస్వాగతం పలికారు. ఇటీవల మరమ్మతులు చేసిన కార్యాలయాన్ని శంకర్‌రావు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ భరద్వాజ్, మజ్దూర్ యూనియన్ జోనల్ ట్రెజరర్ మురళీదరన్, చైర్మన్ సత్యనారాయణ, సికింద్రాబాద్, డోర్నకల్ ఏడీఎస్‌లు స్వరూప, ఎస్‌కె ఖాజాబాబా, డోర్నకల్ బ్రాంచి సెక్రెటరీ అంజయ్య, చైర్మన్ నవజీవన్, వరంగల్ బ్రాంచి సెక్రెటరీ ఆవుల యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శంకర్‌రావు

సమ్మె విజయవంతం చేయాలి



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న సరోజ

నెహ్రూసెంటర్: అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలకు పెంచి ఇవ్వాలని, అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం మార్చి 1, 2, 3 తేదీలలో జరుగు సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోత్ సరోజ పిలుపునిచ్చారు. యూనియన్ జిల్లా కమిటీ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అధ్యక్షతన సోమవారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా గుగులోత్ సరోజ మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, ఉపేందర్, యూనియన్ నాయకులు తిరుపతమ్మ, స్నేహబిందు, విజయలక్ష్మీ, సులోచన, సునీత పాల్గొన్నారు.

గూడూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసీడీఎస్‌కు రక్షణ కల్పిస్తూ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని సీఐటీయూ నాయకురాలు తిరుపతమ్మ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల హక్కుల సాధన కోసం మార్చి 1,2,3 తేదీలలో జరిగే రాష్ట్ర వ్యాప్త సమ్మెకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సీడీపీఓ నీలోఫర్ అజ్మీకి వినతిపత్రం అందించారు. రఫియా బేగం, స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు.

తునికాకు కట్టకు రూ.5 ఇవ్వాలి

మహబూబాబాద్/బయ్యారం: తునికాకు కట్టకు రూ.5 ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ (ఎంఎల్)ప్రజాపంథా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి తహసీల్దార్ నాగభవానికి వినతి అందజేశారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, సంతోష్, యాకయ్య, కోమురయ్య, సందీప్ సూర్యం, సత్యం, కృష్ణ, జాని, గుట్టయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: 50ఆకుల తునికాకు కట్టకు రూ.5, ఇతర పనులకు 75శాతం చెల్లించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపెల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ యోగేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, వెంకటేశ్వర్లు, మురళి, గోవింద్ పాల్గొన్నారు.



మహబూబాబాద్: ఆందోళన చేస్తున్న నాయకులు

'కంటి వెలుగు' శిబిరం ప్రారంభం

కురవి: కంటివెలుగు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి సోమవారం మండలంలోని కంచర్లగూడెం గ్రామంలో ప్రారంభించారు. జెడ్పీటీసీ వెంకటరెడ్డి సొంతంగా కార్యక్రమానికి రూ.1000 అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ బుజ్జిభద్రునాయక్, ఉపసర్పంచ్ స్వప్న, మాజీ ఎంపీపీ మింగు సమ్మయ్య, మాజీ సర్పంచ్ జుంకీలాల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని అన్నివర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తూర్పాటి అంజయ్య, జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్ కోరారు. సోమవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ మురళీధర్, సర్పంచ్ శీలం లింగన్నగౌడ్, డాక్టర్ నీరాజ్ పంచాయతీ కార్యదర్శి సుమన్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బొలగాని శ్రీనివాస్,ఉప సర్పంచ్ రవి, నాయకులు పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: వైద్యానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని జెడ్పీటీసీ శారదరవీందర్ నాయక్, ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు అన్నారు. మండలంలోని తానంచర్లలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ దిగజర్ల శ్వేతరూప్సీముఖేష్‌తో కలిసి వారు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాల్ని మాణిక్యం, కార్యదర్శి మౌనిక, నాయకులు రవీందర్ నాయక్, రాంచంద్రారెడ్డి, అమరేందర్‌రెడ్డి, వైద్యులు సతీష్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ దిక్సూచి 'బియ్యాల'

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిన ఉద్యమ దిక్సూచి ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్ అని నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో సోమవారం జనార్దన్ వర్ధంతి సందర్భంగా డోలి సత్యనారాయణ, చింతం రమేష్‌లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు గోవర్దన్, రమేష్, రవిశంకర్ పాల్గొన్నారు. కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, సుధాకర్, వెంకన్న, లక్ష్మయ్య, మైస శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్‌రావు వర్ధంతిని పురస్కరించుకుని ఆదివాసీ సంఘాల నాయకులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, సారయ్య పొట్టయ్య, లింగయ్య పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

నెహ్రూసెంటర్: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్‌గౌడ్, ఎంఆర్‌పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని లూయి బ్రెయిలీ కాలనీలో దివ్యాంగులకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చీర్స్ ఫౌండేషన్ బాధ్యులు మధురవాణి, కోఆర్డినేటర్లు ఆకుల అశోక్‌గౌడ్, గంధం శ్రీకాంత్, ఎం.పవన్‌కుమార్, పాస్టర్ డేవిడ్‌పాల్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు చలగోల వెంకన్న, ఎండీ.పాషా, తదితరులు పాల్గొన్నారు.

పాలాభిషేకం

కేసముద్రం: మండలంలోని ఉప్పరిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, రైతులు సోమవారం పాలాభిషేకం చేశారు ఎండిపోయిన వట్టివాగులోకి ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయించి, పంటలకు నీరందించిన ఘనత ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌దే అన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

మహబూబాబాద్ రూరల్: రైతులకు ప్రతి పంటకు గిట్టుబాటు ధర అందిస్తామని డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని జంగిలిగొండ, కేవులతండా, రోటిబండతండా గ్రామలలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర జరిపి ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు నష్టం కలిగించే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని పేర్కొన్నారు. స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలో ఇస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ ఉమ, సీనియర్ నాయకుడు దేవరం ప్రకాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు మిట్టకంటి రామిరెడ్డి, మండలం మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



దివ్యాంగుడితో మాట్లాడుతున్న భరత్‌చందర్‌రెడ్డి

ఎస్సారెస్పీ కాల్వ పరిశీలన

కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామంలోగల డీబీఎం–48 ఎస్సారెస్పీ కాల్వకు పాయింట్ ఏర్పాటు చేయాలంటూ ఆదివారం రైతులు నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈమేరకు స్పందించిన ఏఈ శివకుమార్ సోమవారం ఎస్సారెస్పీ కాల్వను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంట సంజీవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థుల క్షేత్ర సందర్శన

మహబూబాబాద్ అర్బన్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్షేత్ర సందర్శనలో భాగంగా ఈదులపూసపల్లిలోని పంటలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల బయోసైన్స్ ఉపాధ్యాయుడు అవారీ శ్రీనివాస్ మాట్లాడారు. హెచ్ఎం చంద్రమౌళి, విద్యార్థులు అబిలాష, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

కోటిలింగాల జాతర

తొర్రూరు రూరల్: మండలంలోని అరిపిరాల గ్రామంలో చేపట్టిన కోటిలింగాల పండుగ జాతరను సోమవారం ప్రారంభించారు. ప్రధానంగా సంప్రదాయం ప్రకారం చీకటాయపాలెం గ్రామం నుంచి దేవరపెట్టెను అరిపిరాలలోని ఆలయానికి తీసుకవచ్చి యాదవులంతా ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి భాస్కరాచారి, నాయకులు పాల్గొన్నారు.

వేయింగ్ మిషన్ల బహూకరణ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని జంగిలిగొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి రెండు వేయింగ్ మిషన్లను సర్పంచ్ పంజాల యాకసాయిలు కొనుగోలు చేసి సోమవారం బహూకరించారు. సూపర్‌వైజర్ జ్యోతి, ఉపేంద్ర, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

విచారణ జరపాలి

డోర్నకల్: తహసీల్‌దారు బంజర గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుపై జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇళ్ల కేటాయింపులో అక్రమాలు, డబ్బు వసూలుపై విచారణ జరపాలని కోరుతూ సోమవారం కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు రజినికాంత్, విజయ్‌కుమార్, విష్ణువర్దన్ రెడ్డి, గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కురవి: తండాల్లో అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని కురవి వైస్ఎంపీపీ దొంగలి నర్సయ్యయాదవ్ అన్నారు. సోమవారం సీరోలు మండలం చింతపల్లి శివారు పెద్దలాల్ తండాలో ఎన్ఆర్ఈజీసీ నిధులు రూ.5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెరిపోతుల రంగన్నగౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ బీకోజీనాయక్, వార్డు సభ్యులు మంగమ్మ, ఉపేందర్, రవీందర్, బాలాజీ, నరహరి పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో ఎస్సై బాదావత్ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం వాహన తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. సిబ్బంది రాము, హెడ్ కానిస్టేబుల్ మంగ్యా నాయక్ ఉన్నారు.

విద్యాసంస్థల బంద్

కేసముద్రం: ర్యాగింగ్ కారణంగా బలైన ప్రీతి మృతి పట్ల సోమవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను ఎల్‌హెచ్‌పీఎస్, ప్రజా సంఘం, విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో బంద్ చేశారు. కార్యక్రమంలో హరీశ్ నాయక్, వీరునాయక్, నాగరాజు, వీరేష్, శంకర్, బాలునాయక్, మధార్, మహేందర్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

పంట తెగుళ్లపై అవగాహన

పెద్దవంగర: తెగుళ్లు సోకిన వరి పంటకు తగు చర్యలు తీసుకుంటే తెగుళ్లను నివారించవచ్చని ఏఈఓ కాటమరాజు అన్నారు. మండలంలోని అవుతాపురం క్లస్టర్ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో యాసంగిలో వరి సాగు చేసిన రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. ఓ రైతు వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లి నానో యూరియాను నీటితో కలిపి పిచికారీ చేయించారు.

కరాటేలో శిక్షణ తరగతులు

పెద్దవంగర: ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని, బాలికలు ఆత్మరక్షణకు కరాటే తర్ఫీదు సద్వినియోగం చేసుకోవాలని నోడల్ హెచ్ఎం అల్లందాసు భిక్షపతి అన్నారు. సోమవారం మండలంలోని అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 6నుంచి 8వ తరగతి విద్యార్థులకు కరాటే శిక్షణ తరగతులను ప్రారంభించారు. కార్యక్రమంలో కరాటే ట్రైనర్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

జీవఎరువులపై రైతులకు అవగాహన

దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం గ్రామంలో రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి గాడిపెల్లి సందీప్ సోమవారం బ్యాక్టీరియా (జీవఎరువులపై)అవగాహన కలిపించారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. బ్యాక్టీరియా భూమిలో ఉండి లభ్యరూపంలో లేని భాస్వరాన్ని లభ్యరూపంలోకి తెచ్చి మొక్కకు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో రైతులు సుదర్శన్‌రెడ్డి, యాకయ్య, యాకబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో సోమవారం స్థానిక కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మితో కలిసి పర్యటించారు. సందర్భంగా చైర్మన్ వీరన్న మాట్లాడుతూ.. డోర్నకల్ మున్సిపాలిటీకి సీఎం కేసీఆర్ రూ.25కోట్ల నిధులతో మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కోసం వార్డుల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భాగ్యలక్ష్మితోపాటు వెంకటేశ్వర్లు, అనిల్, శ్రీనివాస్, రహమాన్ పాల్గొన్నారు.

కోతులు, కుక్కల బెడదను నివారించాలి



కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామ పంచాయతీ ఎదుట కోతులు, కుక్కల బెడదను నివారించాలంటూ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు మండల నాగమ్మ మాట్లాడుతూ.. పంటలను కోతులు నాశనం చేస్తున్నాయని దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గొడిశాల వెంకన్న, వెంకటమ్మ, రజిత, నాగమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసనీయం

తొర్రూరు: అనాథలు, వృద్ధుల సంక్షేమానికి బాలవికాస చేస్తున్న కృషి ప్రశంసనీయమని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్‌క్లబ్ భవనంలో బాలవికాస ఆధ్వర్యంలో అనాథ పిల్లల జన్మదిన వేడుకలు నిర్వహించారు. సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి, ఎస్సై గండ్రాతి సతీష్‌తో కలిసి చైర్మన్ కేక్ కట్ చేయడంతోపాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్, కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, స్థానికులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక



గూడూరు: మండల కేంద్రంలోని ఉదయశ్రీ మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం రెండవ రోజు ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీడీఓ రోజారాణి అధ్యక్షతన జరిగింది. రెండు సంవత్సరాలు కరోనా కాలంలో నామమాత్రపు పనులు జరగ్గా, పంచాయతీ అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది నిర్లక్ష్యంతో నామమాత్రపు రికార్డులు ఉన్నాయని తనిఖీ బృందం వెల్లడించారు. డీఆర్‌డీఓ సన్యాసయ్య మాట్లాడుతూ పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు 13 విడతలుగా సామాజిక తనిఖీలు జరుగుతున్నా, అధికారులు, సిబ్బంది పనితీరులో ఎలాంటి మార్పు కనిపించడంలేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ ఎండీ.ఖాసీం, సర్పంచ్ నూనావత్ రమేష్, ఎంపీటీసీ కత్తి స్వామి, ఈజీఎస్ ఏపీఓ బన్సీలాల్, అంబుడ్స్‌మెన్ ప్రతినిధి ఆదాము, సుధాకర్, వెంకటరమణ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

నర్సింహులపేట: మండలంలోని బక్కతండాలో సోమవారం ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు నిర్వహించారు. బక్కతండా జీపీ పరిధిలోని తండాల ప్రజలు బొడ్రాయి వేడుకలను వైభవోపేతంగా జరుపుకున్నారు. ప్రతి ఇల్లు బంధువులు, మిత్రులతో కిటకిటలాడింది. తండాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై పూజలు చేశారు. బొడ్రాయి వేడుకలను అనందంగా జరుపుకున్నందుకు అభినందించారు. కార్యక్రమంలో డోర్నకల్ యూత్ అధ్యక్షుడు డీఎస్.రవిచంద్ర, సత్తిరెడ్డి, బిక్షం, శ్రీను పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్యానాయక్